భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆:040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

తేది: 02.10.2018

# పత్రికా ప్రకటన

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ లో ఘంటసాల మైదానంలో 'స్వచ్ఛతే సేవ' కార్యక్రమం జరిగింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి పిలుపునందుకొని ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్, ప్రముఖ సినీ నటుడు బాబుమోహన్, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ జి. భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పారిశుద్ధ కార్మికులను డా. లక్ష్మణ్ సన్మానించారు

ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. మన పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం కోసం, స్వచ్ఛభారత్ నిర్మాణం కోసం మనందరం కృషి చేయాలని కోరారు. నరేంద్రమోదీ గారి ఆలోచన మేరకు దేశ ప్రజలందరూ ఒక సంకల్పంతో ముందుకు వెళ్లడం ఎంతో అభినందనీయమని అన్నారు. శ్రీ నరేంద్రమోదీ గారు స్వచ్ఛ భారత్ కోసం కలలు కంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యమై దేశం పట్ల గౌరవం చాటుకున్నారనితెలిపారు. కాంగ్రెస్ హయాంలో దేశవ్యాప్తంగా ఆరున్నర కోట్ల మరుగుదొడ్లను నిర్మిస్తే.. నరేంద్ర మోడీ ప్రభుత్వం దీనిని ప్రధాన అంశంగా తీసుకుని కేవలం నాలుగున్నర సంవత్సరాలలో అదనంగా ఎనిమిది కోట్ల మరుగుదొడ్లను నిర్మించిందన్నారు.మహిళల ఆత్మగౌరవం కాపాడే ఈ మురుగుదొడ్లను 'ఆత్మగౌరవ నిలయాలు'గా పేర్కొన్నారని తెలిపారు.

స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణమంటే మనం సంపాదించే డబ్బు కూడా స్వచ్ఛంగా ఉండాలని, అవినీతి రహిత సమాజం కావాలన్నారు. పేదరిక నిర్మూలనతో పాటు మహాత్మా గాంధీ కలలుగన్న సమాజం కోసం మేము సైతం అంటూ చిన్నారులు పాల్గొనడం అభినందనీయం అన్నారు. గాంధీజీ ఆశయ సాధన కోసం శ్రీ నరేంద్రమోదీ గారు చేస్తున్న కృషికి మనమందరం తోడ్పాటు అందించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మల మూత్ర విసర్జన చేయకూడదని, బాధ్యతారహితంగా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం మానుకోవాలన్నారు. మానవాళికి హానికరమైన ప్లాస్టిక్ బ్యాగులను వాడడం మానాలని అభ్యర్థించారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం మన ఇంటితో పాటు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే మన దేశం ఆరోగ్యవంతమైన దేశంగా రూపొందుతోందని, పచ్చదనం పరిశుభ్రత నినాదాన్ని విస్తృతంగా తీసుకువెళ్లాలని ప్రజల్ని కోరారు.

**కార్యాలయ కార్యదర్శి**